

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,27 ఏప్రిల్ 2025

8 పేజీలు


## వేట నిషేధ సమయంలో
## రూ.10వేల నుండి 20వేలకు పెంచిన ప్రభుత్వం






### – 1,785 మంది లబ్ధిదారులకు రూ.3.57కోట్లు మత్స్యకార భృతి పంపిణీ

**నరసాపురం,మేజర్‌న్యూస్:** నర్సాపురం జనసేన కార్యాలయం వద్ద ఘనంగా మత్స్యకారుల భృతి కార్యక్రమం ఘనంగా జరిగింది అగ్నికుల క్షత్రియ వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఇస్తున్న పదివేల రూపాయల నుండి 20వేల రూపాయలకు పెంచిన కూటమి ప్రభుత్వం నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించిన అదనపు సొమ్ముతో కలిపి 20వేల రూపాయలు అగ్నికుల క్షత్రియులకు శుక్రవారం జనసేన కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ జనసేన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సారధ్యంలో అగ్నికుల క్షత్రియులకు వేట నిషేధసమయంలో భాగంగా 20 వేల రూపాయలు చెక్కులు అందించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామానాయుడుమాజీ శాసనసభ్యులు తెలుగుదేశం నేత బండారు మాధవ నాయుడు పాల్గొని అగ్నికుల క్షత్రియులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు కాపు కార్పొరేషన్ చైర్మన్ మాజీమంత్రి కొత్తపల్లిసుబ్బారాయుడుజిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ దాసిరాజు మత్స్యకారు నాయకుడు జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైల వసంతరావు తదితరులు కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మత్స్యకారులకు 20వేల ఇస్తున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధ్యక్షతన జరిగిన ఈ మత్స్యకార భృతి అందించి మత్స్యకారుల జీవితాలలో ఆనందాలు వెల్లి వెలిసేలాగా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నీ ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తూ ప్రతి ఒక్క మత్స్యకార జీవితాలలో వెలుగు నింపిన ఈ కార్యక్రమంలో ఎంతో ఘనంగా మరి ఎంతో ఆనందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొవ్వలి యతి రాజామోహన్‌నాయుడు,టిడిపిఇన్‌చార్జ్‌పొత్తూరి రామరాజు,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్డీవో దాసిరాజు,జిల్లామత్స్యకార సంఘుల అధ్యక్షులు మైల వసంతరావు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్

### – జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే ధర్మరాజు

**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు మండలం చోబ్రోలులో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసిశనివారం పరిశీలించారు. ఇసుక స్టాక్ పాయింట్‌లో సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా స్టాక్ పాయింట్ వద్ద ఫిన్సింగ్ వేయించి కట్టుదిట్టమైన ఏర్పాటు,వాహనాల రాకపోకలకు ముఖద్వారంఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద స్ధానిక తహశీల్దారు, రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఇసుకు స్టాక్ పాయింట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చేబ్రోలు స్టాక్ యార్డ్‌కు తాడిపూడినుంచి ఇసుకను

- తరువాయి 2లో..

## ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో జగన్ లిక్కర్‌స్కామ్

### – పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మండలంలో మన రైతు, మన రామానాయుడు కార్యక్రమంలో కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి నిమ్మలరామానాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచంద్రబాబు 9నెలల పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తున్నారు. పెన్షన్‌ల సొమ్ము పెంపు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ,మూడువంటగ్యాస్ సిలిండర్లు ఉచితం,వంటివి అమలుచేస్తున్నారు. ఎన్టీఆర్ భరోసాగా 89,788 మంది వితంతువులకు ,నెలకు నాలుగు వేలు చొప్పున పెన్షన్‌లు మంజూరు చేశారు. మద్యం తయారీ డిస్ట్రిబ్యూటరీల దగ్గర నుండి మద్యం అమ్మే షాపుల వరకు జగనే

- తరువాయి 2లో..

## మారుతున్న చట్టాలపై నైపుణ్యం పెంచుకోవాలి

### - న్యాయమూర్తులు కేసులు త్వరితగతిన పరిష్కరించాలి - హైకోర్టు జడ్జిలు డా.మన్మధరావు,డా.కృపా సాగర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కోర్టు సమావేశం మందిరంలో ఆంధ్రరాష్ట్ర ఉన్నత న్యాయస్ధాన జడ్జి, ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా పరిపాలన న్యాయమూర్తి డాక్టరు జస్టిస్ కె.మన్మధరావు, ఆంధ్రరాష్ట్ర ఉన్నత న్యాయస్ధాన జస్టిస్ డాక్టరు వి.ఆర్.కె. కృపా సాగర్‌లు ఈరోజు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తులకు ఒకరోజు వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలపైన న్యాయమూర్తులు నైపుణ్యం పెంచుకోవాలని,ఈవర్క్‌షాప్ ద్వారా న్యాయమూర్తుల పనితీరు మెరుగుపరుచు కోవడానికి

- తరువాయి 2లో..





## కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపండి

### - 5 నుండి 3వ కాంటూరుకు కుదించి - ఉపాధి,అభివృద్ధి చేపట్టాలి
### - సుప్రీంకోర్టులో ప్రభుత్వం ఇంప్లీడ్ పిటిషన్ వేసి వాస్తవాలు చెప్పాలి
### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కొల్లేరును 5 నుండి మూడో కాంటూరుకుకుదించి.. ఉపాధి,అభివృద్ధి పనులు చేపట్టి ప్రభుత్వం అక్కడి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కొల్లేరు గ్రామాల్లో శనివారం సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులు బృందం విస్తృత పర్యటనచేశారు. మాధవపరం పక్షుల కేంద్రం, పెద ఎడ్లగాడివద్ద కొల్లేరు ప్రాంతాన్ని బృందం పరిశీలించింది. గుడివాకలంక, కలకుర్రు గ్రామాల్లో జరిగిన సభల్లోఅక్కడి గ్రామస్తులు,తాతపూడిచందు, దొర బాబు, కొల్లేరు నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, ఘంటసాల మహా లక్ష్మిరాజు,ఘంటసాల పెద్దరాజు, ఘంటసాల నాగరాజు ఇతర పెద్దలు మాట్లాడుతూ ఐదో కాంటూరులో లేని గ్రామాలను సైతం ధ్వంసం చేశారని, జిరాయితీ భూములను సైతం ధ్వంసం చేశారని తెలిపారు. కొవ్వాడ లంక గ్రామాల్లో ప్రజలకు సెంటుభూమి కూడా లేకుండా పోయిందన్నారు. ఆది నుంచి కొల్లేరు గ్రామాలప్రజలకు సిపిఎం అండగా ఉంటున్నదని,గతంలో జరిగిన ఉద్యమాలను గుర్తు చేస్తూ,తమ సమస్యను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని వేడుకున్నారు. ఆయా సభల్లోనూ, పెద ఎడ్లగాడి వంతెనపై మీడియాతోనూ సీపీఎంరాష్ట్రకార్యదర్శివి.శ్రీనివాసరరావు మాట్లాడుతూ తమ భవిష్యత్తు ఏమిటన్న భయం కొల్లేరు ప్రజల్లో కనపడు తుందన్నారు. మూడు,ఐదు కాంటూరుల మధ్య 3 లక్షల మంది ప్రజలు

- తరువాయి 2లో..

# గ్యాస్ కనెక్షన్స్ పొంది వినియోగించని లబ్ధిదారుల సమాచారం సేకరించాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** శనివారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి, బిపిసిఎల్,హెచ్ పిసిఎల్, ఐఓసీఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉజ్వల 2.0 పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొంది నాటి నుండి రెండు సంవత్సరాలుగా రీఫిల్ తీసుకోని లబ్ధిదారుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేస్తాయాలన్నారు. జాబితాలో లబ్ధిదారుడి పేరు, కనెక్షన్ తేదీ, ఎల్పిజి ఐడి,చిరునామా అండ్ మొబైల్ నంబర్ వంటి వివరాలతో సరిచూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన గ్యాస్ రీఫిల్ తీసుకొని 100 మంది లబ్ధిదారులు ఉన్నారా, లేరా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. తొలుత లబ్ధిదారులకు మొదటి నోటీసు జారీ చేసిన 15 రోజులలోపు వారికి సంబంధించిన గ్యాస్ పంపిణీదారుల కంపెనీకి వెళ్ళి, వారి ఈకేవైసీ ఫార్మాలిటీలు, బయోమెట్రిక్ ను మళ్ళీ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలపాలన్నారు. అనంతరం ఈకేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారులు జాబితాను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించి,ఆ తేదీ నుండి తదుపరి 7 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి ఒక చివరి అవకాశాన్ని ఇచ్చే తుది నోటీసు జారీచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, హెచ్ పి సి ఎల్ సీనియర్ మేనేజర్ టి.సి వెంకటేశ్వర్లు, ఐఓసిఎల్ మేనేజరు ఎం.వి రామప్రసాద్, బిపిసిఎల్ సేల్స్ మేనేజర్ చాంద్ మండల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శివయ్యకు అభిషేకాలు





ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ద్వారకాతిరుమల చిన్నవెంకన్న ఆలయానికి ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయం లో శనివారం ఉదయం ఉదయం మాస శివరాత్రి సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకము ఆర్జిత సేవ ఘనముగా నిర్వహించారు.. ఆలయ పూజారి రాఘవ స్వామి క్షేత్ర విశిష్టత గురించి ఇలా తెలిపారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ కొండ మల్లేశ్వర స్వామి వారు ద్వారకా తిరుమల క్షేత్రమునకు క్షేత్ర పాలకులుగా ఉన్నారు.శివ కేశవులు, ఆదిశేషనకు వరమిచ్చిన విధమున పరమశివుడు ఫణాగ్ర భాగమున. శిఖరము భ్రమరాంబ సన్నీహితుడుగా మల్లేశ్వరస్వామిగా తెలిసిన ఈ స్థలం పురాణ ప్రసిద్ధమైన పురాతన దేవాలయం అట్టి ఈ దేవాలయము నందు ప్రతినెల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించ బడుతున్నది. అలాగే ప్రతి నెల ఆరుద్ర నక్షత్రం రోజున శ్రీ స్వామివారి కళ్యాణము జరుగును.భక్తులు నిర్ణీత రుసుము చెల్లించి పాల్గొనవచ్చునన్ని ఆయన తెలిపారు.అలాగే ఆరుద్ర నక్షత్రం రోజున కళ్యాణం జరిపించిన భక్తులకు కండువా, రవిక,ఒక పులిహోర ప్రసాదం ఇవ్వబడును అని ఆయన వివరించారు.

# జంగారెడ్డిగూడెంలో వాహన తనిఖీలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు. వాహనాలను నడుపుతున్న మైనర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వైనం మైనర్లకు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సూచించిన సీఐ వి.కృష్ణబాబు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# 3న రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశం

**భీమవరం,మేజర్ న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా ఐ.ఆర్.సి.ఎస్ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3 ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు.



## ఫిషింగ్ లైసెన్స్‌పై అవగాహన కార్యక్రమం



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలక్టర్ మరియు మెజిస్ట్రేట్ ఆదేశముల మేరకు స్విమర్స్ క్లబ్, పుష్కరాల రేవు వద్ద గోదావరి నదిలో చెక్క పడవలు (నావలు) మరియు తెప్పలు (ఫైబర్ బోటు) పై చేపల వేట చేయు మత్స్యకారులకు ఫిషింగ్ లైసెన్స పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమునకు అధ్యక్ష్యత వహిస్తూ జాయింట్ డైరక్షక ఆఫ్ ఫషహిప్ సి. నిర్మలా కుమారి , అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ ఫిషరిస్ షేక్ దిల్షద్,అప్పారావు , ఫిషరీస్ డెవలెప్మెంట్ ఆఫిసర్. ఎస్ .గణేశ్వర్ రావు , టూరిజం డిపాక్స్ మెంట్ నుండి కె.సురేష్ పాల్గొని ఈ క్రింది విషయాలను వివరించడమైనది. జీవో నెం: 1012 ప్రకారము మత్స్యకారులకు గోదావరి నందు చేపల వేట చేసుకొనేటుకు జీవన భృతిని సాగించుకొనటకు నావలకు, తెప్పలకు ప్రతామేట విసురువల, తేలు వల మెదల్పైన వలలకు తనిఖీ చేసి లైసెన్స్ చాలను జారీ చేయబడును. ఈ లైసెన్సలను కేవలం చేపల వేటకు మాత్రమే. ఉపయోగించ వలనే కాని ఇసుక రవాణా చేయు టకు కాని, మనుషులనం బోటు పై షికార్లుకు తీసుకొని వెల్లుటకు కాని, నిషేధిత వస్తువల రవాణాకు కాని మరియు ఏ ఇతర అస్మాఘక కార్యక్రమాలకు ఫిషింగ్ బోట్లను వినియోగించరాదని ఎవరైనా అతిక్రమిస్తే వారి లైసెన్స్ రద్దు చేసి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు హెచ్చరిం చడం జరిగింది.

## 15 లీటర్ల నాటుసారాతో ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** మండలంలోని వాడపల్లి శివారులో నాటుసారా అమ్ముతున్నారని సమాచారంతో పోలీసులుదాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్‌చేసి వారి వద్ద నుండి 15లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు రిమాండ్ విధించినట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

## 44వ వెటరన్ నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ ఓపెన్‌మీట్‌లో నాగబాబు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ది. 21-04-2025 నుండి 23-04-2025 తేది వరకు 44వ వెటరన్ నేషనల్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ ఓపెన్ మీట్ చాముండి విహార స్పోర్ట్స్ స్టేడియం మైసూరు కర్ణాటక రాష్ట్రము నందు జరిగిన 44వ నేషనల్ వెటరన్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ మీట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కాకినాడ జిల్లా సామర్ల కోట పట్టణంనకు చెందిన యాతం నాగ బాబు 100 మీటర్స్ కాంస్య పతకం మరియు 800, యాతం నాగబాబు ప్రస్తుతం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా మలేరియా విభాగం నందు సబ్‌యూనిట్ అధికారిగా పని చేయుచున్నాను పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మ కాయల చిన్న రాజప్ప మరియు సామర్లకోట పట్టణం మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీ విధ్య యాతం నాగబాబు ను అభినందించినారు.

## ప్రతి నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్

మొదటిపేజి తరువాయి

రవాణా చేయడం జరుగుతుందన్నారు.ఈనేపద్యంలో ఇసుక రీచ్ నుండి ఏలూరు జిల్లాలోని ఇసుక నిల్వ కేంద్రాలవద్దకు రవాణా,నిల్వచేసి నిల్వకేంద్రం నుండి రవాణా వాహనాల్లో లోడ్ చేయుటకొరకు లాటరీ పద్దతిన ఏజెన్సీని నియమించేందుకు ధరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. అనంతరం చేబ్రోలు గ్రామంలో పారిశుధ్య మెరుగుకు తీసుకోవల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్ రాంధే లక్ష్మిసునీతతో కలెక్టర్ సమీక్షించారు.ప్లాస్టిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, తడిచెత్త, పొడిచెత్త వేరుచేసి రీసైక్లింగ్ కు అవసరమైన చర్యలుతీసుకోవాలని సూచించారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం చేబ్రోలులోఇసుక స్టాక్ యార్డ్ ఏర్పాటు నేపద్యంలో సమీపంలోని టైల్స్ పరిశ్రమ వద్ద రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దారు పి.రఘుకు మార్, తదితరులు ఉన్నారు.

# ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో జగన్ లిక్కర్‌స్కామ్

మొదటిపేజి తరువాయి

తన గుప్పెట్లో పెట్టుకున్నాడు వైసీపీ నాయకుల పెరట్లో తయారుచేసిన నాసిరకంకల్తీమద్యంతో, లక్షలాది మంది అనారోగ్యానికి గురయ్యారు. వందలాది మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు.అభివృద్ధిసంక్షేమం, గాలికి వదిలి లిక్కర్, శాండ్, మైన్స్, భూముల దోపిడీ వంటి వాటిపై నాడుజగన్ దృష్టిపెట్టాడు నాడు వైసిపి హయాంలో రాష్ట్రంలో జరిగినంత లిక్కర్ లూటీ దేశంలో మరెక్కడా జరగలేదు తెలంగాణ డిస్టిలలో జరిగిన లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ లిక్కర్ స్కామ్ ఎవరెస్టు శిఖరమును తాకుతుంది అని మండిపడ్డారు. పాలకొల్లు రూరల్ ఏరియాలో గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు, కొత్తపేట, దిగమర్రు పెద్ద మామిడి పల్లె గ్రామాల్లో గ్రావిటీ రోడ్లు శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర్ రామ్మోహన్రావు, నడపన జగపతిరావు, కోడె విజయభాస్కర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## మారుతున్న చట్టాలపై నైపుణ్యం పెంచుకోవాలి

మొదటిపేజి తరువాయి

ఎంతగానో దోహద పడతాయన్నారు. కేసులు త్వరితగతిన విచారించి కేసులు పెండింగు లేకుండాచూడాలని హైకోర్టు న్యాయమూర్తులు కె.మన్మధ రావు, వి.ఆర్.కె.కృపా సాగర్ సూచించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ 2025వ సంవత్సరములు మొదటి వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని, అనుభవజ్ఞులైన న్యాయమూర్తులు చేత ఇటువంటి శిక్షణ తరగతులు నిర్వహించడం జూనియర్ న్యాయమూర్తులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి జిల్లాన్యాయమూర్తి వై.వి.రామకృష్ణ రిసోర్స్ పర్సన్, మొదటి అదనపు జిల్లా జడ్జి ఎం.రామకృష్ణం రాజు,ఇతర న్యాయమూర్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపండి

మొదటిపేజి తరువాయి

నలిగి పోతున్నారని తెలిపారు. పర్యావరణంకు ఎవరూ వ్యతిరేకం కాదని,ఇక్కడ పక్షులు, ప్రజలు ఎప్పటినుంచో కలిసి పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఆఫిడవిట్ వేసి వాస్తవ పరిస్థితులను కోర్టుకు వివరించాలని శ్రీనివాసరావు కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. బలరాం మాట్లాడుతూ పర్యావరణం ఉండాలంటే ముందు ప్రజల ఉండాలన్నారు.

2006 ఆపరేషన్ కొల్లేరు సమయంలో జరిగిన పోరాటంలో సిపిఎం నాయకులను అప్పటి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేయడమే కాకుండా జైల్లో సైతం పెట్టిందన్నారు. సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ కొల్లేరు ప్రజలకు అండగా ఉంటామని,సమస్య పరిష్కారం అయ్యే వరకూ కొల్లేరు ప్రజలవైపే నిలబడతా మన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎ.రవి, సిపిఎం జిల్లానాయకులు ఆర్.లింగరాజు,డిఎన్‌విడిప్రసాద్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, లెనిన్,కట్టా భాస్కరరావు, మానుకొండ వీర్రాజు,ఎం.ఇస్సాక్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో శనివారం తెల్లవారుజామున వివాహిత ఆత్మహత్య అనే విషయం స్థానికంగా కలకలం పెదవేగి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు ఎన్టీఆర్ కాలనీకి చెందిన తేటకాల పావని మొదటి కుమార్తె అయిన మీనాక్షి(28)ని ఇప్పటికి ఐదు సంవత్సరాల క్రితం పెదవేగి మండలం దెబ్బ గూడెం గ్రామానికి చెందిన బాల సురేష్ 33 సంవత్సరాలు అనువానికి ఇచ్చి పెళ్లి చేశారు. వారికి 19 నెలల ఆడబిడ్డ సంతానం ఉంది. పెళ్లి సమయంలో ఐదులక్షల రూపాయలు కట్నం ఇస్తానని 3లక్షల రూపాయలు ఇచ్చారని మిగిలిన రెండు లక్షల రూపాయలు గురించి భర్త అత్త మామలు తరచూ వేధిస్తున్నారని , 25వ తేదీ శుక్రవారం రాత్రి సుమారు 11.10 గంటలకు తన తల్లికి ఫోన్ చేసి మీనాక్షి చనిపోయిందని తెలిపారు. ఆమె ఒంటిమీద దెబ్బలు ఉన్నట్లు ఆమె ఉరిపోసుకుని చనిపోవండంలో అనుమానం ఉన్నట్లు ఇచ్చిన ఫిర్యాదు పై పెదవేగి ఎస్సై కే రామకృష్ణ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మీనాక్షి శవమును పంచినామా నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈకేసును రూరల్ సీఐవెంకటేశ్వరరావు,పెదవేగి ఎస్సై రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

## అధికంగా వాడుతున్న పురుగుమందులు, రసాయనాలతో అపార నష్టం




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** అధికంగా వాడుతున్న పురుగుమందులు, రసాయన ఎరువుల మూలంగా భూమి గొడ్డుబారిపోతుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మరికొన్ని సంవత్సరాల్లో భూమి పంటలు పండించడానికి పనికిరా కుండా పోతుంది. ఇటువంటి పరిస్థితిలో సేంద్రియ వ్యవసాయం మానవాళిలో కొత్తఆశలు చిగురింప చేస్తుంది అని రవీంద్రమురళి మధుసూదన్ రావురాజ బాబు ఈకార్యక్రమంలో మాట్లాడుతూ. ద్వారకా తిరుమల మండలం వేంపాడు గ్రామంలో ఈరోజు స్థానిక పంచాయతీ ఆఫీస్ వద్దసేంద్రియ వ్యవసాయం అనేది రసాయనాల, కృత్రిమ ఎరువుల, కీటకనాశకాలు, వంటి రసాయన పదార్థాల వాడకాన్ని తగ్గించి, ప్రకృతిలో లభించే జీవావరణ మార్పులను ఉపయోగించి పంటలను పెంచడాన్ని సూచిస్తుంది. ఈ పద్ధతిలో సేంద్రియ ఎరువులు, జాతీయ వనరుల ఉపయోగం, మరియు మట్టిలో జీవాల వైవిధ్యాన్ని పెంచడంపై ఎక్కువ దృష్టి ఉంటుంది. సేంద్రియ వ్యవసాయం చెయ్యడం ద్వారా ఇప్పటివరకు మట్టికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసి,మట్టికి తిరిగి జీవాన్ని పొయ్యచ్చు. సేంద్రియ వ్యవసాయం చెయ్యడం ద్వారా కలిగే ప్రయోజనము ఏమిటో అని వివరించారు. రైతులందరూ ఆరోగ్య దృష్ట్యా మనసులో పెట్టుకుని ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ అధికారులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆక్రమించిన దేవాదాయ భూమి స్వాధీనం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని చిట్టవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మదన గోపాల స్వామి వారి దేవస్థానమునకు చిట్టవరం గ్రామంలో దేవాలయ ప్రక్కన ఆర్ యస్ నెం 158/18లో యల్ పి నెం 1101 లో గల య.0.03 1/4 సెంట్లు భూమి ఆక్రమణకు గురి అయినది. ఆక్రమణ భూమి ని దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30- 1987 36-2023 ప్రకారం తహసీల్దార్ ఐవివి సత్యనారాయణ,సబ్ ఇన్స్పెక్టర్ నర్సాపు రం రూరల్ వెంకట సురేష్,జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ అధికారి, దేవదాయధర్మదాయ శాఖ, భీమవరం వి హరి సూర్య ప్రకాష్ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయశాఖ, భీమవరం వి.వెంకటేశ్వర రావుల ఆధ్వర్యంలో శనివారం పరిశీలన చేశారు. ఆక్రమించిన భూమికి గోడ నిర్మించి దేవలయమునకు ఆనుకొని ఉన్న భూమిని దేవాలయ మునకు అనుసంధానం చేసి ఆక్రమణ భూమిని స్వాధీనం చేసుకున్నారు. స్థలమును దేవాలయ కార్యనిర్వహణాధి కారికి స్వాధీనం చేశారు. దేవాలయము భూములు ఆక్రమించిన, స్వాధీనం చేసుకొనుటకు ప్రయత్నించిన వారి పై కఠినమైన చర్యలు తీసుకొనబడును అని జిల్లా దేవదాయ ధర్మాదాయశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి పుల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 2గంటలకు మండల సర్వసభ్యసమావేశం మండల అధ్యక్షులు బొండాడ మోహిని ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన సర్పం చులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు. వెంకట రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ చేరే లాగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధి చేపట్టాల్సిన అంశంవలపై అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. రైతులు అవసరాల నిమిత్తం చెరువులలో మట్టి పూడిక తీసే విధానాన్నికి ఏవిధమైన అడ్డంకులు లేవని మట్టి అవసరమైన వారు ఆయా గ్రామాల వీఆర్వోలతో లెటర్ తీసుకోని తోలుకోవచ్చని ఆయన తెలిపారు. మండల అభివృద్ధి విషయంలో అన్ని విధాలా ముందుండి నడిపించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. జడ్పీ ఛైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేదలకు చేరే లాగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఎంపీపీ మోహిని మాట్లాడుతూ గ్రామంలో జరిగే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వాటిపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆశీర్వాదం, ఎమ్మార్వో సుబ్బారావు,జడ్పిటిసి సభ్యుల చిగురు పల్లి శామ్యూలు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, మండల నాయకులు పోలిన శ్రీను, మట్టపర్తి రూపేష్ కుమార్, మొగతడకల శ్రీనివాస్, తూంపాటి సత్యనారాయణ,యిమ్మడి రత్నాజీ,ఎస్సై సుధీర్,మండల అధికా రులు, అన్ని గ్రామాలసర్పంచులు,మండలకూటమినాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## బిషప్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్న సమారాధన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఆర్.సి.యం ఏలూరు పీఠాధిపతి డాక్టర్ పొలిమేర జయ రావు తల్లిదండ్రులు పొలిమేర యోబు మరియమ్మ ల జ్ఞాపకార్థం ఏలూరు పీఠం ప్రోక్యూరేటర్,విజన్ లయన్స్ క్లబ్ మెంబర్ ఫాదర్ బి.రాజు ఆధ్వర్యంలో శనివారం స్థానిక నిశ్చింత వృద్ధుల ఆశ్రమంలో అన్న సమారాధన చేశారు. విజన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జరజాపు రంగారావు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు బివి రమణమూర్తి శ్రీనివాసరావు,షరీఫ్ సాయిబాబా బాబి తదితరులు వృద్ధులకు అన్న మహాసమారాధన కార్యక్రమంలో సేవలు అందించారు.

## వేగ నియంత్రణ స్టాపర్ల దాతలకు అభినందనలు : సిఐ విల్సన్



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ప్రమాదకరమైన రోడ్డు మలుపుల వద్ద వాహనాల వేగ నియంత్రణ స్టాపర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులని , సిఐ విల్సన్ తెలిపారు. భీమడోలు- ద్వారకా తిరుమల రాష్ట్రీయ రహదారిపై పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయ నగరం వద్ద ప్రమాదకరమైన రోడ్డు మలుపు ఉంది. దీనితో ఆ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీనిని పరిగణనలోనికి తీసుకున్న గ్రామపంచాయతీ రాత్రి సమయంలో వెలుగు కోసం ఆ ప్రాంతంలో వీధి దీపాలను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ ప్రమాదాల సంఖ్య తగ్గలేదు. రాత్రి సమయంలోనే కాదు, పగటివేళ కూడా రోడ్డు మలుపు ఎక్కువగా ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం, వేగంగా వెళ్లే వాహనాలు అదుపుతప్పటం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని గమనించిన సర్పంచ్ రహీమా బేగం హసేన వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. సొంత నిధులతో ఆ ప్రాంతంలో మూడు చోట్ల వేగ నియంత్రణ ఏర్పాటులను చేశారు. దూరం నుంచి, చీకట్లో సైతం, వేగనిరోధకాలు కనిపించే విధంగా అవసరమైన పెయింట్లు వేయించారు. హెచ్చరిక సూచనలు ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సిఐ.విల్సన్ తో పాటు ఎస్సై సుధాకర్ వేగనిరోధకాలకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గంజి సుబ్బారావు, పి సత్యనారాయణ, నాగబాబు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



**కైకలూరు, మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ డి.ఎస్.పి డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు రూరల్ సీఐ, వి. రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కలిదిండి, మండవల్లి, కైకలూరు రూరల్, ముదినేపల్లి,పోలీస్ స్టేషన్ ఎస్ఐ,సిబ్బంది స్పెషల్ డ్రైవ్,హెల్మెట్ పై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చి వారు ఏదైనా రోడ్ యాక్సిడెంట్ చేసినట్లయితే ఆ పిల్లల మీద కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుంది. యాక్సిడెంట్ చేసిన బండి ఎవరి పేరు మీద ఉంటుందో వారి మీద కూడా కేసు నమోదు చేయబడు తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలు రోడ్డుమీద పోలీసు వారికి పట్టుబడితే వారి తల్లిదండ్రుల మీద కూడా కేసు నమోదు చేస్తామన్నారు. మోటర్ వెహికల్ చట్టం ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ బాలురు,బాలికలు వాహనాలు నడిపినట్లయితే, వాహన యజమాని పై ,తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. అందులో భాగంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుందని, పలు వాహన దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సర్కిల్ ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**కైకలూరు, మేజర్ న్యూస్,** మత్స్యకారుల సంక్షేమమే ఓటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం చినతాడినాడ గ్రామంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకాలికిచ్చే జీవనభృతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈరోజు మత్స్యకారుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా చినతాడినాడ గ్రామంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి కూటమి నాయకులు పాలాభిషేకం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు జీవన భృతి 10వేల రూపాయలు ఇచ్చేవారని, దానిని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబల్ చేసి 20 వేల రూపాయలు శనివారం రాష్ట్రంలో సుమారు లక్ష 30 వేల మంది మత్స్యకారుల ఖాతాలలో 258 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేశారని,అలాగే రాబోయే రోజుల్లో ఆదరణ 3 పథకం ద్వారా రాష్ట్రంలోని మత్స్యకారులందరికీ వేట పరికరాలైన వలలు పడవలు ఇవ్వబోతున్నారని తెలిపారు. సొర్ర అరవింద్ మోకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు కాలేదని చంద్రబాబు నాయకత్వంలో 50 సంవత్సరాల నిండిన మత్స్యకా రులు పెన్షన్ సదుపాయం కల్పించారని ఎన్నికల హామీలో భాగంగా జీవనభృతి 20 వేలు పెంచి జమ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిడిమిల్లి శ్రీనివాసరావు, కొల్లాటి శ్రీనివాసరావు, సంగాని రామకృష్ణ,నడకుదుటి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కొత్తపల్లి బంగార్రాజు, పెనుమత్స రాము, పిన్నమి రాజు, రామకృష్ణ రాజు, చేబ్రోలు శ్రీనివాస్ రావు, పామర్తి సత్యనారాయణ, పరసా మురళీకృష్ణ, రేమల్లి రాజేష్, లేళ్ల జార్జి చక్రవర్తి, వాటాల దుర్గరాజు, కొల్లాటి పెద్దిరాజు, లేళ్ల పెంటయ్య, నందమూరి బోసు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్‌లో తల్లిదండ్రుల అవగాహన సదస్సు





నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలములోని సీతారామపురంలో గల స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో పాలిటెక్నిక్ విభాగములో విద్యార్థులు, తల్లిదండ్రులు అవగాహనా సదస్సు శనివారం నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో చైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.గోపీచంద్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.యమ్.ఎస్. కిరణ్మయి పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సుకి ఉన్న ప్రాధాన్యతను,ఉద్యోగ ఆకాశాలు గురించి వివరించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు లభించే ప్రత్యేకమైన స్కాలర్ షిప్ ల గురించి పూర్తి వివరాలు, తల్లిదండ్రులకు విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.గోపీచంద్ పాలిటెక్నిక్, ఇంటర్మీడియట్ కోర్సుల మధ్య వ్యత్యాసాలను తెలిపారు. చైర్మన్ కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మానవుని అభివృద్ధి సాంకేతిక విద్యతో ముడిపడి ఉన్నదని, అటువంటి సాంకేతిక విద్యను తల్లిదండ్రులు వారి పిల్లలను ఇటువంటి మార్గమును ఎంచుకునెలా ప్రోత్సాహిం చినందుకు అభినందించారు. కోశాధికారి కె.త్రినాథస్వామి మాట్లాడుతూ సాంకేతిక విద్యలో ఉన్న అవకాశాలను వివరిస్తూ క్రమ శిక్షణతో మెలగాలని సూచించారు. డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మాట్లాడుతూ సాంకేతిక విద్యలో సెల్ ఫోన్‌కి ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ దానిని సరైన మార్గంలో సద్వినియోగపరుచు కోవాలని సూచించారు. ఈ సదస్సులో తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ నెల 30వ తేదీన జరగబోవుపాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్షలకు తమ కళాశాల పరీక్ష కేంద్రముగా ఇవ్వడం జరిగినదని కళాశాల ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ తెలియజేశారు.

# డిప్యూటీ స్పీకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

**– సిపిఎం నేతలపై ఉండి టిడిపి నాయకుల మండిపాటు**



**ఉండి,మేజర్ న్యూస్ :** శాసనసభ ఉప సభాపతి,ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజుపై సిపిఎం నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఉండి మండల టిడిపి నాయకులు మండిపడ్డారు. శనివారం ఉండి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజును విమర్శించే స్థాయి సిపిఎం నాయకులకు లేదని, ఉండి నియోజకవర్గాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేస్తున్న ఘనత రఘురామకృష్ణం రాజుకే దక్కుతుందని అటువంటి నాయకుడిపై సిపిఎంనాయకులుఅవాకులు చవాకులు పేలడం ఎంత వరకు సమంజసమని వారన్నారు. ఇప్పటికైనా సిపిఎం నాయకులు కళ్లు తెరిచి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూడాలని లేనిపక్షంలో సిపిఎం నాయకుల నోరు ఎలా మూయించాలో తమకు బాగా తెలుసని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకుడు కల్లేపల్లి సతీష్ రాజు మాట్లాడుతూ సిపిఎం నాయకులు బలరాం అంటే మాకు ఎంతో గౌరవం ఉండేదని ఆయన తన గౌరవాన్ని తగ్గించుకొని వ్యాఖ్యలు చేస్తున్నారని వారన్నారు. సిపిఎం నాయకుడు బురిడీ వాసుదేవరావుకు రఘురామ కృష్ణంరాజును విమర్శించే అంత స్థాయి ఎక్కడ ఉందని గడ్డిమోపులు మూసుకుంటూ ఉండేవాడని నేడు అమాయక కార్మికులను అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయలు ఎలా సంపాదించాడో అందరికీ తెలుసునని కల్లేపల్లి సతీష్ రాజు మండిపడ్డారు త్వరలోనే వాసుదేవరావు అవినీతి చిట్టా బయట పెడతామని ఆయన హెచ్చరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఆయన ఇంటి పట్టాలు ఇప్పిస్తున్నారని ఇల్లు కట్టుకోవడానికి 2లక్షల 40 వేల పైగా రుణాలు కూడా ఇప్పిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరిచర్ల కృష్ణంరాజు (బాలరాజు) నీటి సంఘం ఉపాధ్యక్షుడు మంతెన సాయిలచ్చిరాజు,కందుల బలరాముడు, మాజీ జెడ్పిటిసి కాగిత మహంకాళి,ముదునూరి కృష్ణంరాజు,మండల ప్రధాన కార్యదర్శి కిన్నెరవెంకన్న, గురుగుబెల్లి వెంకట సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్నించడం సిపిఎం పార్టీ హక్కు



**పెనుగొండ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛగా మాట్లాడే హక్కు ఇచ్చింది ఇతరులను దూషించడానికో, లేదా వ్యక్తిగత దాడులు చేయడం కోసమో కాదని ఎమ్మెల్యే రఘు రామకృష్ణరాజును ఉద్దేశించి పెనుగొండ మండల సిపిఎం కార్యదర్శి షేక్ పాదుషా అన్నారు. శుక్రవారం త్యాగశీలి, ప్రజా నాయకుడు రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి వి.శ్రీనివాసరావును అసభ్యకరంగా దూషిస్తూ, బెదిరిస్తూ మాట్లాడిన రఘురాం కృష్ణంరాజు వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని కోరుతూ పెనుగొండ గోంగూర తూము సెంటర్లో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే రఘురాం కృష్ణంరాజు పెద్దల కొమ్ముకాస్తూ పేదల ఇళ్లను పోలీసులను పెట్టి ధ్వంసం చేయడాన్ని ప్రశ్నించడం సిపిఎం పార్టీ హక్కు అన్నారు. ఇప్పటికైనా ఉండి ఎమ్మెల్యే సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని,తొలగించిన పేదల ఇండ్లు స్థానంలో పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగిశెట్టి గంగారావు, కప్పల రత్నరాజు, నీలాపు ఆదినారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పెయింటింగ్ పనులు చేస్తున్న వ్యక్తి హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై ఘటన స్థలంలోనే మృతి చెందిన ఘటన ఏలూరు 1వ పట్టణ పరిధిలో సుబ్రహ్మణ్యం కాలనీలో శనివారం చోటుచేసు కుంది. మృతుడు పోతునూరుకు చెందిన లింగాల పరశురాం (31)గా గుర్తించారు. బ్యాంకు ఉద్యోగి ముత్తయ్య ఇంట్లో పని చేస్తూ ఉండగా ఈ ఘటన జరిగింది. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ నాగబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్వా సంఘానికి రైతులు సంఘీభావం



పాలకొల్లు, మేజర్ న్యూస్ : పాలకొల్లు మండలం చందపరు గ్రామంలో ఆక్వా సదస్సును శనివారం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మండలానికి చెందిన కట్టు పాలెం, మట్లపాలెం, చింత దిబ్బ,చిరగాలపల్లి ఆక్వా రైతులు పాల్గొన్నారు, సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు రైతులకు కొన్ని విషయాలను వివరించారు,జై భారత్ క్షీరా రామఆక్వా రైతు సంఘానికి ఆయా గ్రామాల రైతులు పంట విరామం కొరకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనం చినబాబు, మేడిది జాన్ రాజు,అంగర కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## ముదునూరిని కలిసిన పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి



నరసాపురం, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులు అయిన ఇంజేటి జాన్ కెనడీ పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం వైసీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రసాద్ రాజు నివాసానికి వెళ్లి పబ్లిసిటీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమించి నందుకుకృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లల మేధా శక్తిని పెంచడానికి చెస్ దోహదం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** చదరంగం పోటీలు పిల్లల మేధస్సు శక్తిని పెంచడానికి దోహదం చేస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు అన్నారు. సిపిఐ వంద ఏళ్లఉత్సవాలు – మేడే సందర్భంగాశనివారం ఉదయం సిపిఐ ఆఫీస్,ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ నందు జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ డాంగే అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, చదరంగం పోటీలు అనేవి పిల్లల మేథస్ శక్తిని పెంపొందిస్తాయని అన్నారు. సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శత వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నాడు దేశ స్వాతంత్రం పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కీలక భూమిక పోషించిందని గుర్తు చేశారు. స్వాతంత్రం అనంతరం దేశం లో పేదరికం లేని సోషలిస్ట్ సమాజాన్ని ఏర్పాటు కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తున్న దని అన్నారు.రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు పి కిషోర్ మాట్లాడుతూ మేడే కార్మిక దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా వేడుకల నిర్వహిస్తారని గుర్తు చేశారు. మే డే అనేది కేవలం కార్మికులకు మాత్రమే వేడుక కాదని సమస్త శ్రామిక ప్రజలందరికి వర్తించేదన్నారు అటువంటి మేడే సందర్భంగా సిపిఐ ఏఐటి యుసి ఆధ్వర్యంలో క్రీడా ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి అప్పలరాజు, నాయకులు బి జగన్నాధ రావు, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, ఎర్ర వెంకటేశ్వర్లు, కే జగన్, చెస్ టోర్నమెంట్ చీప్ ఆర్బిటర్ కృష్ణకుమారి, కోచ్ లక్ష్మణరావు, సహాయకులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయ పున : నిర్మాణానికి లయన్ సతీష్ రూ.1 లక్ష విరాళం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** పురాతన ఆలయాల పునరుద్దరణ మన బాధ్యత అని పేరిచర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు. స్థానిక వశిష్ఠ కన్సల్టెన్సీ కార్యాలయంలో ప్రముఖ దాత డైమండ్స్ లయన్స్ డైరెక్టర్ లయన్ జొన్నల సతీష్ కుమార్ స్థానిక పాతూరు లోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంకు రు1,00,116 విరాళంను ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దూసనపూడి రమేష్ కు అందచేశారు. ఈ సందర్భంగా లయన్ జొన్నల సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రాచీన ఆలయాలను అభివృద్ధి చేస్తున్న కమిటీ లను ప్రోత్సాహస్తూ ఆలయ అభివృద్ధి కి సహకారం అందించడం మన బాధ్యత అని, ఇంత కాలానికి అభివృద్ధి పరుస్తునందుకు స్వామి వారి భక్తుడి గా చాలా ఆనందం అని, ఇతర భక్తులు కూడా స్పందించి విరాళం అందించాలని కోరారు. పూర్వపు లయన్స్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ లయన్ జొన్నల సతీష్ కుమార్ వెంకటపద్మ లు ఆలయంకు విరాళం అందించడం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆలయం చైర్మన్ దూసనపూడి రమేష్ మాట్లాడుతూ స్వామి వారి మహిమతో పునః నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతుందని ప్రభుత్వచీఫ్ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పలువురు పుర ప్రముఖులు దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి కి సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పప్పొప్పుల కుమార్ స్వామి లక్ష్మనరావు, కాళ్ల గోపికృష్ణ, అడపా గిరిబాబు, వీరాస్వామి, దాట్లజగన్నాధరాజు, నీలం సురేష్, లయన్స్ కోటి విజయ్ కిషోర్, చెన్నా రెడ్డి సతీష్. నీలం అయ్యప్ప, పడాల శ్రీనివాస్, సత్యదేవ్ ఆకుల సతీష్ నాయుడు, యర్రా ఆంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 10 ఫలితాలలో శ్రీ చైతన్య విజయ దుందుభి



**చింతలపూడి,మేజర్న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు టి.సురేష్ తెలిపారు .100శాతం ఉత్తీర్ణతతో పాటు వి.హర్షిత రాణి 594,600 మార్కులు సాధించి ప్రథమస్థానంలోనిలవగా, సి.హెచ్. గాయత్రి ,జి.ముఖేష్ 592,600 సాధించి రెండవ స్థానం, ఎన్.ఆదిత్య సూర్యతేజ, ఎం.సంధ్య 590,600 మార్కులతో మూడవ స్థానంలో నిలిచినట్లు తెలియజేశారు. మొత్తం 88 మంది విద్యార్థులలో 66 మంది విద్యార్థులు 500 పై మార్కులు సాధించి, 528 యావరేజ్ తో చింతలపూడి టౌన్ లో ఫస్ట్ ప్లేస్ లో నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ,స్థానిక ఎం.ఈ.ఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభసాధించిన వి.హర్షిత రాణిని ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏ.జి.ఎం .పార్థసారథి, ఆర్.ఐ.ఉదయ భాస్కర్, కో–ఆర్డినేటర్. వెంకటేశ్వర రావు ,ప్రధానోపాధ్యాయులు సురేష్, ఏ.ఓ రవీంద్ర, డీన్.మధుబాబు,టెన్త్ఇంచార్జ్ చెన్నకేశవ, ప్రైమరీ ఇంచార్జ్ ఝాన్సీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థినికి రూ.5వేల ప్రోత్సాహకం





**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** పెంటపాడు మండలం అలంపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుంచి పదిపరీక్షాఫలితాల్లో ఆకిరి ఝాన్సీ 587 మార్కులు సాధించింది. ప్రభుత్వ పాఠశాలల నుండి తాడేపల్లిగూడెం డివిజన్లో ప్రధమురాలుగా జిల్లాస్థాయిలో నాలుగో స్థానం సాధించి నందుకు గాను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విద్యార్థిని సత్కరించి 5వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం అందించారు. ఆకిరి ఝాన్సీ తల్లిదండ్రులు శ్రీహరి, దేవి వ్యవసాయ కూలీలు, మంద హేమ 582 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో రెండవ స్థానం సాధించిన మంద హేమ తల్లిదండ్రులు సాంసంన్ ఆనంద్ (పాస్టర్), హెప్సిబా, మంగ లాహిరి రత్నశ్రీ 548 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మంగ లాహిరి రత్నశ్రీ తల్లిదండ్రులు వెంకన్న, రేణుక వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్నారు. వారందరినీ కూడా ఎమ్మెల్యే సన్మానించారు. విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని చేరుకోవడానికి కృషిచేయాలని నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడేపల్లి శారద,రాయపురెడ్డి మారుతి, కొమ్మూరి అశోక్, పారిచర్ల ప్రసాద్, జెట్టి అశోక్, నరేంద్ర మాస్టారు మరియు జనసేన నాయకులు పాలూరు వెంకటేశ్వరరావు, పైబోయిన వెంకట్రామయ్య, కాళ్ల గోపి, మద్దాల మణికుమార్, చాపల రమేష్,అడబాల మురళి, బైనపాలెపు ముఖేష్, సందక రమణ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పత్రికా కార్యాలయంపై దాడి చేయడం హేయమైన చర్య



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** ఏలూరు సాక్షి కార్యాలయంపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరులు జరిపిన దాడిని ఖండిస్తూ పాలకొల్లు తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన పాలకొల్లు ప్రెస్ క్లబ్ నాయకులు. పాత్రికేయుల పైన,పత్రికా విలేకరులపైన దాడి చేయడం హేయమైన చర్య అనే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ వి సాంబశివరావు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పి టి వెంకటేశ్వరరావు,మద్ద విజయ లాజరస్, బుడ్డిగ గోపి, మండెల అప్పల రాజు, కాపీసెట్టి గోపాలరావు, బండి శ్రీను బాబు, కారుమంచి గోపాల్, తదితరులు పాల్గొన్నారు,

## 13 మంది దంపతులచే ప్రత్యేక పూజలు



**పాలకొల్లు ,మేజర్ న్యూస్ :** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం రుద్రాహొమం, అభిషేక పండిట్ భమిడిపాటి వెంకన్న ఆధ్వర్యంలో 13 పూజలకు గాను 13 మంది దంపతులచే పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహనా అధికారి ముచర్ల శ్రీనివాసరావు , ఆలయ సూపరింటెండెంట్ పి.వాసు పాల్గొన్నారు. అలాగే స్వామివారి మాడవీదులలో గ్రామోత్సవం,

## మెగా డి.యస్.సి. ఆన్లైన్ శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ఏలూరు,మేజర్న్యూస్ :** ఏలూరు జిల్లాకు చెందిన కాపు అభ్యర్థుల కు (కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి) మెగా డి.యస్.సి. –2025 యస్.జి.టి,స్కూల్ అసిస్టెంట్ల కొరకు, ఆన్లైన్ శిక్షణా కార్యక్రమానికి, ఆన్లైన్ ద్వారా ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బి.సి. కార్పొరేషన్ ఈడి ఎన్. పుష్పలత శనివారం తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి http://mdfc.apcfss.in వెబ్సైట్ నందు ఆన్లైన్ ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికి గాను ఈ వెబ్సైట్ నందు ఆన్లైన్‌లో ధరఖాస్తు చేసుకొనుటకు ప్రారంభ తేదీ: 25వ తేదీ ఉదయం. 10 గంటల నుండి అందుబాటులో ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమానికి ఆన్లైన్ దరఖాస్తు చేసుకొనుటకు చివరి 28వరకు అని తెలిపారు. కావున మెగా డి.యస్.సి.–2025 ఆశావాహులు అందరూ పై తెలిపిన వెబ్సైట్ నందు ఆన్లైన్ నందు ధరఖాస్తు చేసుకోవలసినదిగా ఆమె కోరారు.

## వినాయక స్వామి గుడి సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక సత్రంపాడు సౌభాగ్య లక్ష్మిదేవిగుడి, వినాయక స్వామి గుడి సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి).ఈ కార్యక్రమంలో మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ గూడవల్లి వాసు ,టిడిపి సెక్రటరీ రెడ్డి నాగరాజు,టిడిపి నాయకులు పిఎన్ఆర్ నాగేశ్వరరావు,స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇల్లు తొలగింపులో అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పేవన్నీ అవాస్తవాలే

**– ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరావు**

**– ఏ.ఎస్.ఆర్ నగర్‌లో పర్యటించిన హైకోర్టు లాయర్ల బృందం**



**పాలకోడేరు,మేజర్‌న్యూస్ :** పేదల ఇల్లు తొలగింపులో అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పేవన్నీ అవాస్తవాలేనని, పేద ప్రజలపై అధికారుల తీరు దుర్మార్గమని, బాధితులందరికీ అండగా నిలుస్తామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు భరోసాని ఇచ్చారు.శనివారం పాలకోడేరు మండల కేంద్రం ఏ.ఎస్.ఆర్ నగర్ లో ఇటీవల ఇళ్ల తొలగింపు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా పేపర్ లో, మీడియాలో వచ్చిన వార్తలు ఆధారంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైకోర్టు లాయర్ల బృందం ఏఎస్ఆర్ నగర్ లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు మాట్లాడుతూ ఉండి నియోజక వర్గంలో సుమారు 700ఇళ్ళుపైనే కూల్చడం జరిగిందని తెలిసింది. అందులో భాగంగా పాలకోడేరు వైఎస్ఆర్ నగర్‌లో అక్రమంగా ఇల్లు తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించాలని వచ్చామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కాలువలకి మురికినీరు వెళుతుందని అధికారులు, ప్రభుత్వం చెబుతున్నదంతా ఆ వాస్తవం అన్నారు. ఇదే ప్రాంతానికి 20 ఏళ్ల క్రితం టిడిపి ఎమ్మెల్యే సీసీ రోడ్డు ఏర్పాటు చేశారన్నారు. ఆ రోడ్డును దాటే మురుగునీరు కాల్వలోకి రావాలని కానీ ఆ నీరు రాకుండా ప్రతి ఇంటికి సెప్టిక్ ట్యాంకు ఉన్నాదని తెలిపారు. నిజంగా మురికినీరు కలుషితమైతే ఆ నీటిని పరీక్ష కోసం ల్యాబ్‌లకు పంపాలని సూచించారు.

– పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదు – పేదలపై దౌర్జన్యం చేసిన అధికారులను వదిలిపెట్టేది లేదనిఐలు రాష్ట్ర గౌరవాధ్యక్షులు, అడ్వకేట్ దిగుపాటి రాజగోపాల్ హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో పేదలు ఇల్లు వేసుకుంటే పట్టాలు ఇవ్వాలని అనేక ప్రభుత్వాలు చెప్పాయన్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదల ఇళ్ళ వెనుక ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న భూస్వాములే మీరి ఇళ్ళముందు ఉన్న కొబ్బరి చెట్లను కూడా అనుభవించడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేగాని ప్రత్యామ్నాయం చూపకుండా ఎలా కూల్చుతారని నిలదీశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ ఎడవల్లి రమేష్ మాట్లాడుతూ పేదల ఇళ్లకు ఎదురుగా ఉన్న అధికారులు కాలుష్యం అవుతోందని చెబుతున్న పంట కాలువలో నీటిని ప్రజలు 50ఏళ్లుగా అన్నం వండుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు లాయర్స్ సంపర శ్రీనివాసరావు, మదాలా సాయి తేజ,ఎన్.కోటబాబు, పీవీపీ లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తానీయులు జిల్లా నుండి వెళ్లిపోవాలి : జిల్లా ఎస్‌పి ఆదేశం



ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల పై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో ఏలూరు జిల్లా పరిధిలో పాకిస్తాన్ దేశానికి చెందిన వ్యక్తులు ఉన్నపక్షంలో వారు తప్పనిసరిగా ఈ నెల 27వ తేదీలోపు భారత దేశాన్ని విడిచిపెట్టి వెళ్లవలసి ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనలను పాటించని వ్యక్తులపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. అటువంటి వ్యక్తులు తమ సమాచారం సంబంధిత పోలీసు స్టేషన్లకు వెంటనే తెలియజేసి, దేశం విడిచి వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే,వీసా నియమావళి ఉల్లంఘన, ఇతర చట్ట ఉల్లంఘనల కింద కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమాజ శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# హైకోర్టు న్యాయమూర్తులను కలసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కోర్టు ప్రాంగణము నందు జ్యూడిషియల్ అధికారులకు ఒక రోజు నిర్వహించనున్న శిక్షణా తరగతులకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులు కె.మన్మధ రావు,వి.ఆర్.కె. కృపా సాగర్ లను ముందుగా స్థానిక రెవెన్యూ గెస్టు హౌసులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి యం.రామకృష్ణంరాజు, ఇతర న్యాయమూర్తులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు.

# లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** అక్రమ రవాణాదారుల గుండెల్లో రైళ్ళు పరి గెత్తేలా ఏలూరు జిల్లా వ్యాప్తంగా పోలీస్ మార్క్‌ను శనివారం పోలీసులు చూపించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని శనివారం అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, మత్తుపదార్థాలు, సారా, అక్రమ ఇసుక, ఇతర ప్రాంతాల మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలు నిర్వహించారు. అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న రహమదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. రికార్డులలు సక్రమంగా ఉంచుకోవాలని వాహన దారులకు ఎస్ఐ సూచించారు.

# ముగిసిన యేసు కృపా సువార్త సభలు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలో చించినాడలో గత మూడు రోజులుగా జరిగిన యేసు కృపా సువార్త సభలు శుక్రవారం రాత్రి తో ముగిశాయి చివరి రోజున బ్రదర్ బిఆర్.సిరిల్ ఖన్నా (నరసరావు పేట) నేటి సమాజంపోకడలపై కన్నీటితో ప్రసంగించారు.చించినాడలో ఆరు సంఘాల నుంచి సిరిల్ ఖన్నా వాక్యోపదేశం వినుట కోసం ప్రజలుతరలి వచ్చారు.ఈకార్యక్రమంలో సభల కన్వీనర్‌కృపాసువార్తసంఘాల అధ్యక్షులు విప్పర్తిరామరావు,చవ్వకులరవిబాబుపాల్గొన్నారు.ఈమూడురోజులు బోజన ఏర్పాటులను టి.స్టాలిన్, టి.రాజబాబు, ఎం అహరోనును, ఎంఇశ్రాయెల్, పి.సాయిబాబు, ఆకాశం రాజు, ఎంచిట్టి,ఎం.రత్నప్రసాద్ ఆయా సంఘాల పెద్దలు,యూత్, స్త్రీల.సమాజంవారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.వి.కె కదాసు చొప్పలవీర కుమార్ కె.ఫాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు బిజనల ఏర్పాట్లను టి.స్టాలిన్,టి.రాజబాబు, ఏం.అహరోను, ఏం.ఇశ్రాయెల్,పి.సాయిబాబు,ఆకాశ రాజు,ఏం.రత్న ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

# ఉద్యమంలా ప్రకృతి వ్యవసాయం : డివిజన్ ఇన్చార్జ అప్పారావు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంలా మారబోతోందని ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇన్చార్జ్ పి అప్పారావు అన్నారు శనివారం మండలంలోని కాంబుట్లపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై సదస్సు నిర్వహించడంతోపాటు గ్రామములో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల వాతావరణ మార్పు వల్ల రానున్న రోజుల్లో యూరియా డిఏపి వంటి ఎరువులు ఏమీ ఉండవని నవధాన్యాల సేద్యంతో సైన్స్ నత్రజని పొటాషియం భూమికి ఎంతగానో ఉపయోగపడుతుందని వేసవిలో నవధాన్యాల పంటల వల్ల ఉష్ణోగ్రతలు సమాన స్థాయిలో ఉండే అవకాశం ఉందని తెలిపారు.మండల వ్యవసాయాధికారి సిహెచ్ దేవి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు కషాయం వల్ల వ్యవసాయానికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు అనంతరం గ్రామంలోని ప్రకృతి వ్యవసాయం చేస్తే రైతులకు రైతులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిశెట్టి మల్లికా కేశవరావు ప్రసాద్ ఆంజనేయులు వెంకటేశ్వరరావు సత్యనారాయణ ప్రకృతి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జ్యోతి జడ్డు లక్ష్మీనారాయణ లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నేత శ్రీనివాస రావుకు డిప్యూటీ స్పీకర్ క్షమాపణ చెప్పాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** ప్రజా ఉద్యమాల సారథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు కు డిప్యూటీ స్పీకర్ క్షమాపణ చెప్పి నోటిని శుద్ధి చేసుకోవాలని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజుకి సిపిఎం శ్రేణులు హెచ్చరించాయి. శ్రీనివాసరావు పై ఉండి యం.యల్ .ఏ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సిపిఎం దాని అనుబంధ సంఘాలు శనివారం నిరసన వ్యక్తం చేశారు. అబద్ధాలు అనుచిత వ్యాఖ్యల ద్వారా సమస్యలు పరిష్కారం కావని చిత్తశుద్ధి ఉంటే సక్రమంగా సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వాసుదేవరావు యం.యల్.ఏను డిమాండ్ చేశారు నిరంతరం ప్రజల పక్షాన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే సిపిఎం పై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు అధికార మదంతో మాట్లాడిన మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. బతికి పోయావు అని బెదిరింపులకు దిగడం ఒక ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఏమి చెప్పాలనుకుంటున్నారో, నేర్పాలనుకుంటున్నారో పరిశీలన చేసుకోవాలని అన్నారు. కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి,నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని పేదల ఇళ్ళను కూలగొట్టడం గురువింద గింజ సామెతను గుర్తు చేస్తుందని అన్నారు. ఒక ఊళ్లో గుడిసెలు పీకితే తప్ప మరో ఊర్లో మంచినీళ్లు అందించలేరా దీనినే అభివృద్ధి, ప్రజా పరిపాలన అంటారా అని ప్రశ్నించారు. పదవుల కోసం ఓట్ల కోసం నానా గడ్డి కరిచే మీలాంటి వాళ్లకు కమ్యూనిస్టులు గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం వైకుంఠ రావు,చల్ల బోయిన వెంకటేశ్వరరావు,డి త్రిమూర్తులు, ఎం ఆంజనేయులు,డి నాగు,పులి అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాలు

- ప్రారంభించిన మంత్రి డా.నిమ్మల రామానాయుడు




**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** ధర్మారావు ఫౌండేషన్ చేపట్టే సేవా కార్యక్రమాల ద్వారా నిజమైన సంతృప్తి, ఆనందం సంతోషాన్ని పొందుతానని అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు, పాలకొల్లులో ప్రతి ఏటా వేసవిలో మండుటెండలో పట్టణవాసులతోపాటు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మజ్జిగ చలివేంద్రాలను శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. లజపతిరాయ్ పేట సమీప భీమవరం రోడ్డులో, గాంధీ బొమ్మల సెంటర్, పెద్ద గోపురం కూడలి ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మదర్ తెరిసా స్ఫూర్తితో తన తండ్రి పేరిట 2005లో ధర్మారావు ఫౌండేషన్ ఏర్పాటు చేశానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఆనాటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు గారు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి, ధనాన్ని ప్రకాష్, మేడిశెట్టి కేశవ, అల్లం తాతాజీ, అన్న బత్తుల దుర్గారావు, జనసేన నాయకులు బోనం నరసయ్య తులా రామలింగేశ్వరరావు సడిగం సురేంద్ర కొమ్ముల దినేష్ బిజెపి నాయకులు ఎర్రంశెట్టి పద్మారావు ఉన్నమట్ల కబడ్డి జక్కంపూడి కుమార్ కొల్లి కొండ కుమార్ బందెల భాస్కరరావు నడిపల్లి రామాంజనేయులు కిలారి రామారావు ఆరు మిల్లు చిన్ని మామిడి శెట్టి పెద్దిరాజు బోనం నాని పీతల శ్రీనివాస్ కొండేటి నరేష్ పాలవలస తులసీరావ్ ఉగాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు,

# అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో పుస్తకాలు ఆవిష్కరణ



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో పశ్చిమ గోదావరి జిల్లా రచయతలు రాసిన కథల సంపుటి కథ కిరణాలు ఆవిష్కరణ శనివారం నిర్వహించారు. జిల్లా నలుమూలలు,రాష్ట్రం లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన జిల్లా రచయతలు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబు శ్రీ కథ కుసుమాలు పుస్తకాన్ని ఆవిష్కరణచేయగా జొన్నవిత్తుల రామచంద్రరావు కదల గురించి సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో పుస్తక సంపాదకులు పాలకోడేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ యుగంలో పుస్తక ప్రచురణ ఒక యజ్ఞం అని,ఈ పుస్తకం కథల ఎంపిక నుండి డీటీపీ ప్రూఫ్ రీడింగ్ ముద్రణ,ముఖ చిత్ర ఎంపిక తదితర విషయాల గురించి వివరించారు. అనంతరం వివిధ రచయతల పుస్తక ఆవిష్కరణ జరిగింది. తమ్మ సత్యనారాయణ వ్రాసిన భక్త మార్కండేయ పద్య నాటకం, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి విరచిత సాక్షాత్కారం నవల,డాక్టర్ ఎం సుగుణ రావు విరచింత ఫైనల్ డయాగ్నోసిస్ నవల ఆవిష్కరనలు చేశారు.తమ్మ సత్యనారాయణ తను రచించిన భక్త మార్కండేయ లోని పద్యాలను రాగాయౌక్తం పాడి సభికులను అలరింపచేశారు.ఈ కార్యక్రమంలో బాబుశ్రీ,రెడ్డప్ప ధావేజీ, పాలకోడేటి సత్యనారాయణ, జొన్నవిత్తుల రామచంద్ర రావు, సుగుణ రావు,ప్రముఖ కార్టూనిస్టు సరసి, సుధీర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు



**పోలవరం,మేజర్ న్యూస్ :** పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తుల తాకిడి ఎక్కువయ్యింది. పోలవరంమండల పరిసర ప్రాంతాలనుండి తాళ్ళపూడి, గోపాలపురం మండల పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో మహిళా భక్తులు కాలి నడకన ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు శంకరమంచి వెంకట్రామశర్మ ఆధ్వర్యంలో భూదేవి శ్రీదేవి సమేత సుదర్శన కళ్యాణ వెంకటేశ్వరస్వామికి విష్ణు సహస్రనామ పారాయణ, తులసి, ఫల పత్ర పుష్ప అర్చనలు ప్రత్యేక పూజలు అబిషేకాలు నిర్వహించారు. పాతపోలవరం అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో బోడిగూడెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో బూరుగువెంకటేశ్వరస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పోలవరం అంజనేయస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ఆంజనేయుడికి స్థానిక అయ్యప్ప ఆలయంలో నవగ్రహాల పూజలు శనిపూజలు అర్చకులు పైడిపల్లి ఫణికుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.2.5 కోట్లతో పుల్లవ కాలువపై వంతెన నిర్మాణం






- త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి : ఎమ్మెల్యే డా. కామినేని

**కైకలూరు,మేజర్ న్యూస్ :** కైకలూరు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు మండల ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్ అధ్యక్షతన నిర్వహించిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు గ్రామపంచాయతీలలో త్రాగునీరు సమస్యలు లేకుండా చూడాలని, మంచినీటి చెరువులు నింపే బాధ్యత సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, నీటి సంఘం నాయకులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. గోపవరం గ్రామంలో రెండున్నర కోట్లతో పుల్లవ కాలువ పై నూతనంగా వంతెన నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామాలలో ఏ సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి గాని అధికార యంత్రాంగ దృష్టికి గాని తీసుకువస్తే తక్షణం పరిష్కరిస్తామని తెలియజేసినారు.

అనంతరం ఇటీవల వైస్ ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన మంగినేని రామకృష్ణ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, జడ్పిటిసి సభ్యులు, పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చేపల మార్కెట్‌ని పరిశీలించిన కమిషనర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య శనివారం ఫిష్ మార్కెట్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా పారిశుధ్య కార్మికులు పలు సూచనలు చేశారు. మురుగు సమస్యలు లేకుండా ప్రతి రోజు ఫిష్ మార్కెట్,డ్రైనేజీ శుభ్రం చేసే పనులను చేపట్టాలని అన్నారు.మురుగు నీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని ప్రజలు అంటూ రోగాల భారిన పడకుండా ఉంటారని తెలిపారు.మార్కెట్ డ్రైనేజీలలో, చెత్త కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండాల్సిన బాధ్యత ఫిష్ మార్కెట్ వ్యాపారులపై ఉంది అన్నారు.ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్. పాత్రుడు సానిటరి మేస్త్రి కిషోర్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

## పశు వైద్యంలో ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న షరీఫ్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పశువులకు వైద్యం అందించడంలో ఉత్తమ సేవలు చేసినందుకు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్ కె షరీఫ్‌ను తోటి ఉద్యోగస్తులు ప్రశంసించారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లిలోని పశుసంవర్థక శాఖ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు డివిజనల్ అధికారి డాక్టర్ సాయిబుచ్చారావు చేతుల మీదుగా ఎస్ కె షరీఫ్ కు అవార్డుతో పాటు శాలువాతో సత్కరించారు. ప్రాంతీయ పశు వైద్య శాఖ జీలుగుమిల్లి మండలానికి పశుసంవర్థక శాఖ నుండి ఉత్తమ సేవలకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్‌ను ఇచ్చిన అధికారులకు షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎల్ఓ. ఏవివి సత్యనారాయణ జెవివో అమ్ములు, ఎల్ఎస్ఏలు రాజు, భవాని, అచ్యుతరావు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప సభాపతి రఘురామ వ్యాఖ్యలకు సిపిఎం నిరసన



**నరసాపురం,మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు పై ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు,పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఉండి నియోజవర్గంలో పెత్తం దారులకు కొమ్ముకాస్తూ నిరుపేదల ఇళ్లను తొలగిస్తున్న ఎమ్మెల్యే రఘు రామకృష్ణ రాజు వైఖరిని ఖండిస్తూ మాట్లాడిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పై అనుచిత వాఖ్యలు చేసి మాట్లాడటం తగదన్నారు. ఉప సభాపతి స్థానంలో ఉంటూ ఒక జాతీయ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేద ప్రజల పక్షాన నిలబడి పేదల ఇళ్లను తొలగించటం అన్యాయమని వారికి న్యాయం చేయాలని మాట్లాడుతుంటే వాటిని రాజకీయంగా ఎదుర్కొని ప్రజలకు న్యాయం చేసే విధంగా ఆలోచించాలి తప్ప, వ్యక్తిగతంగా దుర్భాషలాడటం బెదిరింపులు చేయటం, మీరున్న స్థానానికి విలువను తగ్గించినా వారు అవుతారని విమర్శించారు.ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు,నోములకొండ,బూడిదజోగేశ్వరరావు,కోడి లక్ష్మణ్, కోరాడ బద్రి,పొన్నాడ మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.